నమస్తే తెలంగాణ
CLASSIFIED

WANTED

jobs

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

BUSINESS OFFER

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

CHANGE OF NAME

BY THIS DEED I THE UNDERSIGNED NEDA BEGUM D/O. SYED ALTAF MOHIUDDIN R/O. H.NO. 1-4-179/A, BHOIGALLY, BHAINSA (VILL & MDL), DIST. NIRMAL, T.S., HAVE CHANGED MY NAME TO NEDA FIRDOUS D/O. SYED ALTAF MOHIUDDIN FOR ALL FUTURE PURPOSES

CHANGE OF NAME

★I, SREENIVAS, S/o. Bakkanna (Old Name), R/o. 4-1-83/1/b, Nayuduwada, Nirmal, Dist. Nirmal, T.S. Changed My Name as VADKAPURAM SREENIVAS, S/o. Vadkapuram Bakkanna.
NT-314411

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# ప్రశాంతంగా ఉండాలా.. నెత్తురు పారాలా

- భైంసా అంటేనే ఏదో యుద్ధం అన్నట్లు చిత్రీకరిస్తున్నరు..
- అన్ని కులాలు, మతాలను కలుపుకొని బీఆర్‌ఎస్ ముందుకుపోతున్నది..
- 4 వేల ఎకరాలకు నీరందించే గడ్డెన్న వాగును 12 వేల ఎకరాలకు పెంచాం..
- ఎస్సారెస్పీ లిఫ్ట్‌తో ముథోల్, తానూర్, లోకేశ్వరం మండలాల్లో 50 వేల ఎకరాలకు నీళ్లు
- బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలి.. ముథోల్‌లో విఠల్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి..
- భైంసా 'ప్రజా ఆశీర్వాద సభ'లో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్


మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

మంచిర్యాల, నవంబర్ 3(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : భైంసా, ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్ తోపాటు హైదరాబాద్‌లో హిందూ, ముస్లింలు ఉన్నారు. వీళ్లంతా ఎప్పటి నుంచి ఉన్నరు నిన్న, మొన్నటి నుంచి ఉంటున్నరా.. ఎన్నో వందల ఏండ్లుగా అందరం కలిసి బతుకుతున్నాం. ఎవరికి తోసిన పని వాళ్లు చేసుకొని బతుకుతున్నాం. తంపు లాటలు, తాకులాటలు పెట్టి మతపిచ్చి లేపి భైంసా అంటేనే అదేదో యుద్ధం అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. ఇక్కడ రోజూ తన్నుకు చస్తరు, కొట్టుకు చస్తరు అన్నట్లు అబద్ధాలు చెప్పి మన మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాలు చేస్తున్నరని బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నిర్మల్ జిల్లా భైంసాలో శుక్రవారం నిర్వహించిన ముథోల్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ'లో కేసీఆర్ మాట్లాడారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన పదేండ్లలో ఒక్కనాడు కర్ఫ్యూ లేదు, లాఠీ చార్జి లేదన్నారు. ఇలా తెలంగాణ ప్రశాంతంగా ఉండాలా.. మత పిచ్చి మంటలతోని నెత్తురు పారాలా మీరు ఆలోచించాలన్నారు. ఎవరి బతుకు వాళ్లు బతక్క ఇంకొకరి మీద ద్వేషం పెట్టుకొని, కక్ష పెట్టుకొని ఏం సాధిస్తామని, దానితో ఏం రాదని, కలిసిమెలిసి బతకడంలోనే శాంతియుతమైన సహ జీవనం ఉంటుందని పేర్కొన్నారు. అన్ని మతాలు, కులాలు కలిసి ముందుకు పోవాలని పిలుపుని చ్చారు.

**బాసర ఆలయానికి రూ.50 కోట్లు ఇచ్చినం..**

మనం చదువు మొదలుపెడితే సరస్వతీ నమ స్తుభ్యం అని ప్రార్థన చేసి మొదలుపెడుతామని, అలాంటి చదువుల తల్లి బాసర సరస్వతీ దేవి కొలు వైన ఈ పవిత్రమైన పుణ్యభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని సీఎం కేసీఆర్ అన్నారు. గతంలో ఇక్కడ ఎప్పుడూ గోదావరి పుష్కరాలు జరగలేదని, తెలంగాణ వచ్చాక బ్రహ్మాండంగా బాసరలో గోదావరి పుష్కరాలు జరుపుకుంటున్నా మని చెప్పారు. ఇంతకు ముందే బాసర ఆలయ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేశా మని, వాటితో పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇంకా నిధులు కావాలని అడుగుతున్నా రని, తప్పకుండా అవసరమైనన్ని నిధులు బాస రకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కడుపు కట్టుకొని, నోరు కట్టుకొని చిత్తశుద్ధితో, ఒక పట్టుద లతో మొండి పద్ధతుల్లో పని చేసే ప్రభుత్వం మన దన్నారు. తెలంగాణ వచ్చే సమయానికి అంత ఆగ మాగం ఉండేనని మంచినీళ్లు లేవు, కరెంట్ లేదు, తాగునీరు లేవు, ప్రజలు బతకలేక వలసలు పోయే దన్నారు. తెలంగాణ వచ్చాక వ్యవసాయాన్ని స్థిరీక రించడం కోసమని సాగునీరు ఇస్తున్నామన్నారు. గడ్డెన్న వాగు లాంటి ప్రాజెక్ట్ నుంచి నీళ్లు పారితే దానికి ఇంతకుముందు నీటి తీరువా అని ఉండేద న్నారు. కానీ.. ఇప్పుడు మనకు నీటి మీద పన్ను లేదన్నారు.

**గడ్డెన్నవాగు ప్రాజెక్టును బాగు చేసినం..**

ఇక్కడ గడ్డెన్న వాగు ప్రాజెక్టు ఉందని, విఠల్‌రెడ్డి తండ్రి గడ్డెన్న ఇక్కడ ఎమ్మెల్యేగా చాలా సేవ చేశా రని, మంచి పనులు చేశారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అలాంటి గడ్డన వాగు ప్రాజెక్టు కింద వాస్తవానికి 14 వేల ఎకరాలకు నీరు పారాలని, బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాకముందు కేవలం 4 వేల ఎకరాలకు కూడా నీరు వచ్చేది కాదన్నారు. విఠల్ రెడ్డి నా వెంట పడి కచ్చితంగా ఈ కాలువలు మంచిగ చేయాలని చెప్పి డబ్బులు మంజూరు చేయించి, పనులు చేయించారన్నారు. దీంతో ఇవాళ 12 వేల ఎకరాలకు నీళ్లు వస్తున్నాయన్నారు. మిగిలిన రెండు, మూడు వేల ఎకరాలకు నీరు అందించేందుకు అవసరమైన పనుల కోసం కూడా డబ్బులు మంజూరు చేశామని, అవి త్వరలోనే పూర్తవుతాయని చెప్పారు. అదే విధంగా మనం ఎస్సారెస్పీ నుంచి లిఫ్ట్ పెట్టుకున్నామని, దాని పనులు కొంత ఆలస్యమైనా మొన్ననే పునఃప్రారం భయ్యాయన్నారు. అది ఒకసారి వచ్చిందంటే ముథోల్, తానూర్, లోకేశ్వరం మండలాల్లో 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఇప్పటికే చెరు వులన్నీ బాగు చేసుకున్నామని, వాగుల మీద చెక్ డ్యామ్‌లు కట్టుకున్నామని చెప్పారు. మరి ఈ పను లన్నీ 50 ఏండ్లలో కాంగ్రెస్ ఎందుకు చేయలేదో ఆలోచించాలన్నారు. నీరు లేక ఒకప్పుడు ఈ ఏరియా మొత్తం పత్తి తప్ప ఇంకోటి పండించేది కాదన్నారు. ఇవాళ వరి, కూరగాయలు, ఇతర పంటలు పండిస్తూ రైతులు మంచి లాభాలు గడిస్తు న్నారన్నారు. రైతుబంధు సాయంతో రైతుల అప్పులు తీరుతా ఉన్నాయని చెప్పారు.

**బీజేపీ, కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలో నిలదీయండి..**

ఇవాళ ఇక్కడ తిరిగే బీజేపీ పార్టీని మీరు ఒక ప్రశ్న అడగాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఒక్క మెడికల్ కాలేజీ మా రాష్ట్రానికి ఇవ్వని మీకు ఒక్క ఓటు ఎందుకు వేయాలి, 33 నవోదయ పాఠ శాలలు రావాల్సిన మా రాష్ట్రానికి ఒక్క నవోదయ కాలేజీ ఎందుకు ఇవ్వని మీకు ఎందుకు ఓటేయా లని నిలదీయాలన్నారు. నవోదయ పాఠశాలలు ఇచ్చి ఉంటే మన ముథోల్‌కు కూడా ఒక నవోదయ పాఠశాల ఇప్పటికే వచ్చేదన్నారు. రైతుబంధు దుబారా అని, వ్యవసాయానికి 24 గంటల కరెంట్ వద్దని, ధరణి రద్దు చేయాలని చెప్తున్నందుకు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటే వేయాలి అని నిలదీయా లన్నారు. ఇవేవి చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారో నిలదీసి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

**భైంసా ఎలా బాగు పడ్డదో మీకే తెలుసు..**

మన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల కింద గ్రామాలు ఎట్లా ఉన్నాయో, చెట్లు ఎట్లా పెరు గుతున్నయో మీకు తెలుసు అని ముఖ్యమంత్రి కేసీ ఆర్ అన్నారు. భైంసా లోపల రోడ్లు ఎలా వెడల్పు అయ్యాయో, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఎలా వచ్చిందో, రోడ్ల డివైడర్ల మధ్యలో ఎంత బాగా చెట్లు పెరుగుతున్నాయో, పట్టణం ఏ విధంగా మంచిగైందో మీరందరూ కూడా చూస్తా ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కులం లేదు, మతం లేదు. తెలంగాణలోని యావత్ మంది ప్రజ లందరూ మన బిడ్డలే అని ముందుకుపోతున్నామ న్నారు. ఈ ప్రాంతంలో బీడీ కార్మికులు ఎక్కువగా ఉన్నారని విఠల్‌రెడ్డి చెప్పారని, ఒక్క ఈ ప్రాంతం లోనే కాదు బీడీ కార్మికులు భారతదేశంలోని 19 రాష్ట్రాల్లో ఉన్నారన్నారు. ఏ ఒక్క రాష్ట్రంలో పింఛన్ ఇవ్వడం లేదని, కేవలం మన దగ్గరే రూ.2 వేలు ఇస్తా ఉన్నామన్నారు. ఇప్పుడు పింఛన్ పెరిగితే బీడీ కార్మికులకు కూడా పెరుగుతుందన్నారు. కొత్త వాళ్లకు కూడా కావాలని అడుగుతున్నారని, దాని కోసం తప్పకుండా ఎన్నికలయ్యాక ఆలోచన చేస్తా మన్నారు. ఒక్క బీడీ కార్మికులకే కాకుండా మిగి లిన పేద, బడుగు, బలహీన వర్గాలకూ బీఆర్‌ఎస్ గెలిస్తే ముందుకు తీసుకుపోతుందన్నారు. మీ అందరూ దయచేసి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి, విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే ముథోల్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి విఠల్‌రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, మాజీ ఎంపీ జీ.నగేశ్, మాజీ శాసనసభ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనా చారి, నమస్తే తెలంగాణ సీఎండీ, ఎంపీ దామోద ర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకురాలు రమాదేవి, విలాస్ గాదేవార్, స్థానిక సంస్థల ప్రజాప్రతి ధులు, పార్టీ నాయకులు ముథోల్ నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష జనవా హిని సభలో పాల్గొన్నారు.

# కనిపించే దేవుడు కేసీఆర్

- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించారు
- పేద ప్రజలకు అండగా బీఆర్‌ఎస్
- ప్రజా ఆశీర్వాద సభలో ముథోల్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసా, నవంబర్ 3 : 'పాండురంగ దేవుడు పైన ఉన్నాడు. కానీ కనిపించే దేవుడు కేసీఆర్ మనందరి ముందర ఉన్నారు. ప్రజలకు అండగా ఉంటున్నరు..' అని ముథోల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి అన్నారు. భైంసా పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లలో చేయలేని సంక్షేమం, అభివృద్ధి సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలకు లొంగకుండా సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూడాలని ప్రజలకు సూచించారు. అధికార దాహంతో ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని ఆరోపించారు. దేశం గర్వించే రీతిలో తెలంగాణ అభివృద్ధి చెందుతున్నదని గుర్తుచేశారు. మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. అలాగే ముథోల్ నియోజకవర్గంలో రెసి డెన్షియల్ స్కూల్, బాలికల రెసిడెన్షియల్ ఏర్పాటు చేయా లని, అలాగే గుండేగాం ముంపు గ్రామానికి రూ.90 కోట్ల జీవో విడుదలైందని, వెంటనే రిలీజ్ చేయాలని, 28 ప్యాకేజీ పనులు ఆగిపోయాయని, టెండరు పిలిచి మిగితా పనులు చేయాలని సీఎం కేసీఆ ర్‌ను కోరారు. సిరాల ప్రాజెక్టు పంట నష్ట మైతే రూ.11 కోట్లు అంచనా వేశామని, 8 చిన్న ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలన్నారు. రూ. 20 కోట్లతో గడ్డెన్న వాగు ప్రాజెక్టు లైనింగ్ పనులు పూర్తి చేశామని, ఇంకా కొంత లైనింగ్ చేస్తే సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. బాసర ఆలయాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేశారని, ఇంకా రూ.100 కోట్లు మంజూరు చేయాలని కోరారు. గృహలక్ష్మి కింద నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరయ్యాయని, మరో 2 వేల ఇండ్లు మంజూరుచేయాలన్నారు. ఎస్టీ గిరి వికాస్ గృహాలు మంజూరు చేయాలని, భైంసాలో ఐటీ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. మహారాష్ట్రకు చెందిన ఎస్టీలు 30 ఏండ్ల నుంచి తెలంగాణలో ఉంటున్నారని, వారికి ఎస్టీ సర్టిఫికె ట్లు ఇవ్వాలన్నారు. ఈ ఆశీర్వాద సభలో మాజీ ఎంపీ జీ నగేశ్, ఎమ్మెల్సీ మధుసూదన్ చారి, రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, పడ కంటి రమాదేవి, విలాస్ గాదేవార్, మురళి గౌడ్, బామ్ని రాజన్న, కొత్తపల్లి బుచ్చన్న, తూము రాజేశ్వర్, అనిల్, పిప్పెర కృష్ణ, తోట రాము, ఫారూఖ్, ఎజాజ్ హైమద్, ఆశా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

## భైంసా కేసీఆర్ సభ సైడ్‌లైట్స్

బాసర, నవంబర్ 3 : మధ్యాహ్నం 2:20 సభ జరుగుతున్న ప్రదేశం చుట్టూ హెలికాప్టర్‌తో రౌండ్ వేసిన సీఎం కేసీఆర్

- 2:23 హెలికాప్టర్ ల్యాండింగ్
- 2 :25 ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో సీఎం కేసీఆర్‌కు స్వాగతం.
- 2:25 నుంచి 2:30 హెలిప్యాడ్ నుంచి సీఎం కేసీఆర్ బస్సులో సభా స్థలి వద్దకు రాక
- 2:34 బస్సులో నుంచి సీఎం కేసీఆర్, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, రాజ్యసభ సభ్యుడు, నమస్తే తెలంగాణ సీఎండీ దామోదర్‌రావు, మంత్రి ఐకేరెడ్డి, విఠల్‌రెడ్డితో కలిసి స్టేజి పైకి రాక.
- 2:34 నుంచి 2:36 వరకు సభా స్థలి నుంచి స్టేజిపై నాయకులకు, ప్రజలకు సీఎం కేసీఆర్ అభివాదం
- 2:36 నుంచి 2:38 మధ్య సీఎం కేసీఆర్‌కు దట్టి కట్టిన భైంసా మైనార్టీ నాయకులు ఎజాజ్, సరస్వతీ అమ్మవారి ప్రతిమను అందజేసిన బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, తదితర నాయకులు
- 2:38 నుంచి 2:47 వరకు ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రసంగం..
- 2:47 నుంచి 2:48 వరకు మంత్రి ఐకేరెడ్డి సీఎం కేసీఆర్‌ను ప్రసంగించాల్సిందిగా ఆహ్వానం.
- 2:48కి ముఖ్యమంత్రి కేసీఆర్ సభను ఉద్దేశించి ప్రసంగం ప్రారంభం
- 3:15కు సీఎం కేసీఆర్ ప్రసంగం ముగింపు
- 3:16కు ఇటీవల బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకురాలు రమాదేవి కేసీఆర్‌కు చిత్రపటం అందజేత
- 3:17 కేసీఆర్‌కు గులాబీ రంగు పగడ ధరింపజేసిన కిర్గుల్ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, తదితర నాయకులు
- 3:17 సభా స్థలి నుంచి బస్సులోకి కేసీఆర్
- 3:18 నుంచి బస్సులో కేసీఆర్
- 3:20 హెలిప్యాడ్‌కు చేరిన కేసీఆర్
- 3:24కు హెలికాప్టర్‌లో భైంసా నుంచి ఆర్మూర్ సభా స్థలికి ప్రయాణం